# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

సోమవారం 13 జనవరి 2025


## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**రాయచోటి జనవరి12 ప్రభాత వార్త**

సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎసిపి విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ సంక్రాంతి పండగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. కోడి పందేలు, పేకాట, గుండాట, చెక్క బొమ్మ లాంటి ఆటలపై డబ్బు పెట్టి ఆడడం ప్రజల జీవితాలను నాశనం చేస్తుంద న్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎలాంటి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని, కోడి పందేల జూదరులను, కోడి కత్తుల తయారీదారులను, పేకాట శిబిరాల నిర్వాహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. కావున ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించిన వా రికి ఆశ్రమం కల్పించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు ఎక్కడైనా కోడి పందాలు, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత పోలీసుస్టేషన్లో లో లేదా డయల్ 100కు సమాచారం తెలియజేయాలని కోరారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు



**రాయచోటి, జనవరి 12 ప్రభాతవార్త**

జిల్లా ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శ్రీధర్ చామ కూరి, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ లు ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లాలో భోగి, సంక్రాంతి పండుగలను అందమైన రంగవల్లికలు, పిండివంటలు, ఆటపాటలతో బంధుమిత్రు లతో అన్ని కుటుంబాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. అందరి భాగస్వామ్యంతో అభివృ ద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. ప్రతి కుటుంబం భోగి భాగ్యాలతో వెలుగొందాలి. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదిం చాలని. మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలు గొందాలని కనుమ కాంతులతో పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ రహదారులు భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రెడ్డి, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొంది ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి... రాముడన్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన మంత్రి**





**సంబేపల్లి జనవరి 12 ప్రభాతవార్త:**

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు యువ నాయకుడు మట్లు వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మండల స్థాయి రాముడన్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు నిరుత్సాహం చెంద కుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని పలు మండలాలలో క్రికెట్ టోర్నమెంటులు ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరి ణామమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను క్రీడ హద్దుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేనల్లుడు మోర్యరెడ్డి మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు యువ నాయకుడు మట్టి వేణుగోపాల్ నాయుడు విష్ణువర్ధన్ రెడ్డి కోటీ రెడ్డి నరసింహనాయుడు రామచంద్ర నాయుడు రఘు రాం నాయుడు గణేష్ నాయుడు వెంకటేశ్వర్లు నాయుడు మల్లికార్జున్ నాయుడు బాలాజీ నాయుడు ప్రతా ప్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి

**బండలాగుడు పోటీలను ఆసక్తిగా తిలకించిన రైతులు ప్రజలు**



**రాయచోటి, జనవరి 12 ప్రభాత వార్త**

రాయచోటి పట్టణం గాలివీడురోడ్డు ఎగువ అబ్బవరం, అర్చన విద్యాసంస్థల యందు మన ఊరు మన సంక్రాంతి సంభరాలు సందర్భంగా ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మం డిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా పి.మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలను నిర్వహించడం ఎంతో శుభప్రదమన్నారు. ఈ పోటీలలోఒంగోలు జాతి ఎడ్లు కూడా పాల్గొనడం జరిగిందని గెలుపొందిన ఎడ్ల యజమానులకు మంత్రి చేతుల బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో మొదటి బహుమతి రూ 50 వేలు, రెండవ బహుమతి రూ 40 వేలు, మూడవ బహుమతి రూ 30 వేలు, 4 వ బహుమతిగా రూ 20 వేలు, 5వబహుమతిగా రూ10వేలునగదు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. పోటీలలో పాల్గొన్న ఎద్దుల పోషకులకు ప్రతి ఒక్కరికీ కన్సిలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను రైతులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# సరదాల...సంబరాల..పండగ సంక్రాంతి

**- గ్రామాల్లో సంక్రాంతి శోభ - ముగింట్లల్లో రంగువల్లులు..గొబ్బెమ్మలు - పట్టణ..నగరాల నుంచి బంధుమిత్రుల రాక**



సంక్రాంతికి వచ్చే హరిదాసులు



ఇంటిముందు రంగువల్లులు, గొబ్బెమ్మలు



గ్రామాల్లోని గంగిరెద్దు

**మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :**

తెలుగు... వెలుగులను విరజిమ్మే ...సంతోషాలు... సరాదాలు.. సంబరాలు పండగ సంక్రాంతి రానే వచ్చింది. ఈ సంబరాలు ప్రజల ఆనందోత్సవాలతో జరుపుకోబోతున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దెల ఆటలు, బుడబుక్కల భవిష్యవాణి, బావామరదళ్ళ ఆటలు, కొత్త అళ్ళుళ్ళ రాక, పిండి వం టలు ఘుమఘుమలు, చిన్నారుల గాలిపటాల సందడి సంక్రాంతి, ఇంటిలోకి కొత్త పంటలు, ధాన్యపు రాసులు, చెరుకులు, పిల్లలకు బో టికలు, వంటి వాటితో పండుగను మూడు రోజులు పాటు ఘనంగా, ఉత్సాహంగా, ఆనందోత్సవాలతో నిర్వహించుకుంటున్నారు. ఈ సం క్రాంతి పండుగను ప్రజలు మూడురోజులు పాటు వేడుకగా జరుపు కొంటారు. బోగితో పాటు కనుమ, సంక్రాంతి పండగ నిర్వహించు కొంటున్నారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల్లోని నగర, పట్టణ, జిల్లా వాసులు స్వస్థలాకు చేరుకొన్నారు. దీంతో బస్సులు, రైళ్ళు కిటకిటలాడుతున్నాయి. పల్లెలకు కొత్త కళ సంతరించుకున్నాయి. పెద్ద పండుగను ఘనంగా నిర్వహించుకునేం దుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. పిండి వంటలు తయారీ మొదలయ్యా యి. బోగి, సంక్రాంతి, కనుమలను సంప్రదాయ బద్దంగా జరుపుకుంటున్నారు.

**మూడురోజులు పండుగ :** ఈ సంక్రాంతి ప్రధానంగా మూడు రోజు ల పండుగ మొదటిరోజ బోగి. బోగి మంటలకు కారు బోగిపళ్ళకు విశేష ప్రాధాన్యత ఉంది. బోగి..పిల్లల పండుగ. పిల్లలకు బోగివళ్ల వేసి ఘనంగా జరుపుకొన్నారు. రేగిపళ్ళనే బోగిపళ్ళు అంటారు.

**సంక్రాంతి ముగ్గులు :** నెల ప్రారంభమైతే చాలు వీధులన్నీ ము గ్గులతో దర్శనమిస్తాయి. సంక్రాంతిని పురస్కరించుకొని వేసే ముగ్గు లు, సూర్యరథం, ఆదిత్యుడి గమనాన్ని చాటి చెపుతుంది. మండలం లో పలు చోట్ల సంక్రాంతి ముగు ంగలు పోటీలు నిర్వహిస్తున్నారు.

**డూడూ బసవన్న :** ఎక్కడ చూసినా సంక్రాంతి పండుగకు హరి దాసులు, బోగిమంటలు, డూడూ బసవన్నలు, గంగిరెద్దెల ఆటను చూసి పిల్లల నుంచి పెద్దలు, ముసలి వారు సైతం అబ్బురపడి కాసు లు కురిపించాల్సిందే. సంక్రాంతి సమయంలో ఇంటిముందు గంగిరెద్దె ఆడితే శుభం కలుగుతుందని నమ్మకం. నతనంగా వివాహమైన దంపతులు వివాహ వస్త్రాలు, బాసికాలు గంగిరెద్దులకు ఇస్తుంటారు.

**సరదాల...సంబరాల పండగ :** సరదాల సంబరాల పండగ సం క్రాంతి, తెలుగువారి పండుగల్లో విశిష్టమైనది సంక్రాంతి. కొత్త ఆశలు ఎన్నో చిగురించే వేళ ఇది. కొత్త సంవత్సరంలోకి అడుగిన వెంటనే వచ్చే తొలి పర్వదినం సంక్రాంతి. జీవితానికి ఒక కొత్త కాంతిని ప్రసా దించే పండగ ఇది. సంక్రాంతి అంటే కొత్త ధాన్యాలు, రంగవల్లులు, భోగిమంటలు, కళ్ళముందు కదలాడుతాయి. అందరికి ఇది పెద్ద పం డుగే, అబ్బాయిలకు బోగి మంటల పండగ, కొత్త ఆల్లుళ్లకు కాను కలోచ్చే పండుగ, ఏ ఇంటికెళ్లినా హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ళు, పగటివేసగాళ్ళతో ఊరంతా పండుగ సందడే..ఈ సరదాల సంబరాల సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఈ సం క్రాంతిని సాంప్రదాయక రీతులను అనుసరించి ఘనంగా జరుపు కోవాలి.

**ప్రజల సమస్యలను**

# నిర్లక్ష్యం చేయరాదు

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం, జనవరి 12 ప్రబాతవార్త :**

ప్రజలు వివిధ సమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అప్పటికప్పుడే పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ స్వగృహంలో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో సమస్యలు అధికంగా ఉన్నాయని దీంతో ప్రజ లు ప్రజాదర్బార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు తెలియజేయడం జరుగుతుం దన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజాదర్బార్ లో వచ్చే సమస్యలను అప్పటికప్పుడే పరిష్క రించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూసమస్యలు వస్తు న్నాయని రెవెన్యూ అధికారులు భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధి కారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

**పల్లెపండుగ కార్యక్రమంలో**

# గోకులాలు ప్రారంభం

**రాజుపాళెం. జనవరి 12, ప్రభాతవార్త.**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా ఆధివారం మం డల పరిధిలోని పలుగ్రామాలలో గోకులాలను టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు మహేశ్వరరె డ్డితో కలిసి కెసి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటి చేర్మేన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పాడిపశుల పోషణకు మంచి సౌకర్యవంతంగా ఉండుటకు ప్రభుత్వం ఉపాధిహామి నిధులతో నిర్మించుట రైతులకు కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవటం ఎంతో ఉపయోగకరం అన్నారు.మండల వ్యాప్తంగా 22 గోకులాలు మంజూరు కాగా నేడు 10 ప్రారం భోత్సవం జరుపుకోవటం ఎంతో మంచిదన్నారు.ఏపిఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గోకులాలు నిర్మించుకోనుటకు రైతులకు మంజూరు అయినవాటిలో నేడు ఓకేరోజు 10 ప్రారం భోత్సవ కార్యక్రమంను జరుపుకోవటం ఎంతో గర్వంగా ఉందన్నారు.అర్కటవేములలో 4,సోమాపురంలో 1,పర్లపాడులో 1,కొర్రపాడులో 1,వెంగళాయపల్లెలో 1,తొండలదిన్నెలో 1,గోపల్లెలో 1 తెలుగుదేశం మం డల నాయకులు, ప్రజాప్రతినిధులుతో కలిసి ప్రారంభిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రభావతి, చంద్రమోహన్‌రెడ్డి, పశువైద్యాధికారులు లక్ష్మీ, నారాయణరెడ్డి,మరియు శ్రీనివాసులరెడ్డి, బయ పురెడ్డి చంద్రనరశింహ్మారెడ్డి, దేవసహాయం, వెంకటసుబ్బన్న, ఉపాధిహామి జెఇ కరుణ,టిఏలు మాధవి, వేణుగోపాల్‌రెడ్డి, నాగార్జున, రాజకుమారి, ఏఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదవశాత్తు కాలువలో పడి బాలుడ మృతి



**రాజుపాళెం,జనవరి12,ప్రభాతవార్త.**

మండల పరిధిలోని పగిడేల గ్రామానికి చెందిన పందిటి జశ్వంత్ (7) అనే బాలుడు ప్రమాదవశాత్తు కేసి కాలువలో పడి మృతిచెందాడు, ఈ విషయమై యస్ఐ కత్తి వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పోలీసుల కథనం మేరకు శనివారం సాయంత్రం వేళ మృతుడు జశ్వంత్ మరో ఇద్దరు కలిసి బహిర్భూమికి వెళ్ళి ప్రమా దవశాత్తు కాలువలో పడినట్లు తోటి పిల్లలు చెప్పగా గ్రామస్తులు బందు వులు పోలీసుల సహకారంతో అగ్నిమాపక,మరియు విపత్తులశాఖ అధికారులు కలిసి గాలింపు చేపట్టగా ఆదివారం గ్రామ శివార్లలో బాలు డు శవమైదొరికినట్లు తెలిపారు.ఈవిషమై తల్లి తండ్రులు రోధన వర్ణనాతీతం. సంక్రాంతి పండుగ శెలవు లకు ఇంటికొచ్చిన పిల్లలను వారి తల్లి తండ్రులు గ్రామాలలో వారు ఎక్కడ సంచరిస్తున్నారని గమనిస్తూ ఉండాలని, కాలువలలో ఈతకని,చేపలవేటకని ఇతర ఆటలు ఆడుకొనుటకు వెళ్ళిన వారిని ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా గమనిస్తూ ఉండాలని యస్ఐ తల్లితండ్రలను కొరారు.

## వికృత ఆకారాల్లో కూరగాయలు

**రామసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త :**

పలురకాల కూరగాయలు వికృత ఆకారాల్లో కలిగి ఉన్నాయి. వీటిని చూసేందుకు ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారు. ముఖ్యంగా దోస, బీరకాయ, ముల్లంగి, మిరప, టమోటాలు వివిధ వికృత ఆకారాలు కలిగి ఉన్నాయి. మానవుని అవయవాల రూపాల్లో కూడా కూరగాయలు కలిగి ఉండడం విశేషం. సంక్రాంతి పండగ సందర్భంగా వికృత రూపంలో ఉండే కూరగాయలు సంతకు రావడం అందరిని ఆకట్టుకొంది.







## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**బద్వేలు ,జనవరి 12, ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతి వేడుకలు రా మకృష్ణ సేవా సమితి బద్వేల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి మరియు జా తీయ యువజన దినోత్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బద్వేలు మునిసిపల్ కమిషనర్ వాకమళ్ళ నరసింహారెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ ఉపాధ్యాయులు ప్రముఖ వక్త హెచ్ రవికేశవరావు, అమరేంద్ర నాథ్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, అనముల వెంకటరమణ, ఆది కృష్ణారెడ్డి, రామకృష్ణ సేవా సమితి బద్వేలు అధ్యక్షులు అంకయ్య వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘ నంగా జరిగాయి. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు రామాయణము మరియు స్వామి వివేకానంద జీవిత చరిత్రల మీద ఒక టాలెంట్ టెస్ట్ ను పెట్టడం జరిగింది అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జూనియర్స్, సీనియర్ విభాగాలలో విడివిడిగాను మరియు 20 కన్సోలేషన్ బహుమతులు మున్సిపల్ కమిషనర్ మరియు వైస్ చైర్మన్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది దాదాపు 500 మంది విద్యార్థులు పైగా ఈ ప్రతిభా పాటవ పరీక్షలో పాల్గొనడం జరిగింది. వచ్చిన తల్లిదండ్రులు కూడా ఏర్పాట్లు చూసి చాలా ఆనందపడ్డారు. ముఖ్యంగా స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడానికి ప్రధానమైన కారణం భారత యువత అద్భుతంగా తయారు కావాలని ఉద్దేశంతో దీనిని జరుపుతున్నామని రామకృష్ణ సేవా సమితి వారు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశము ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మనిషి వివేకానంద అని ఆయన తన జీవితంలో ఎన్నో ప్రయాసలను ఓర్చుకొని అనుకున్న లక్ష్యం వైపు నడిచినాడు. భారతదేశం యొక్క పేరును ప్రపంచంలో పలు దేశాలలో చాటి చెప్పినాడు ఆయన ఆదర్శంగా తీసుకొని మహోన్నత వ్యక్తులుగా మారాలని కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి చెప్పినారు. ఎస్ఎస్ ఎ మాజీ ప్రాజెక్టు ఆఫీసర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవద్గీత శ్లోకాలను అర్థం చేసుకోవాలని పెద్దలు చెప్పిన మాటలు విని వారి బాటలో నడిచి వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని దేశానికి ఉపయోగపడాలని కోరి నారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు అంకయ్య , అమరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి వెలసినప్పటి నుండి మేము అనేక యువజన కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు మరియు విద్యార్థుల కోసం అనేక రకాల క్లాసులు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు యోగా తరగతులు అలాగే ఇ లా సంస్కృతి సాంప్రదాయాన్ని తెలిసే విధంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తూ బద్వేలు పట్టణంలో స్వామి వివేకానంద ఆశయాలను తీసుకొని పోవడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**బద్వేల్ అర్బన్, జనవరి 12 , ప్రభాత వార్త**

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద జీవితమని విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం బద్వేలు పట్టణంలో నెల్లూరు రోడ్డు నందు పట్టణ అభివృద్ధి సొసైటి కార్యాలయం నందు స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ వేడుక కార్యక్రమం పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో నిర్వహించడమైనది. ఇందులో భాగంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకొని అనంతరం యువ నాయకులు మ్యాజిక్ షో మాస్టర్ గా అనేక అవార్డుల గ్రహీత వైభవ్ ప్రసాద్ ను దుశ్శాలువా, పూల బుకేతో ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకులు మరియు పట్టణ అభివృద్ధి సొసైటి గౌరవాధ్యక్షులు డా.గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు అమెరికాలోని చికాగో లో జరిగిన ప్రపంచ దేశాల సర్వమత సమ్మేళనంలో భారతదేశం తరపున పాల్గొని భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు, యువతకు ఆయన ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి పట్టణ అభివృద్ధి సొసైటి గౌరవ సలహాదారు కె.వి సుబ్బారావు,కోశాధికారి పి.శ్రీనివాసుల్ రెడ్డి,ఆర్యవర్తక సంఘం కార్యదర్శి నాగరాజు,సాధన స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు,సొసైటి సభ్యులు బాసికాల శ్రీనివాసులు, పోలువెంగల్ రావు,తదితరులు పాల్గొన్నారు.



## గీతాంజలి ప్రీమియర్ క్రికెట్ లీగ్ విజేత చింతకాయలపల్లి టీం

**రాజంపేట అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త**



నెలరోజుల పాటు జరిగిన గీతాంజలి ప్రీమియర్ క్రికెట్ పోటీలలో విజేతగా నందలూరు మండలం చింతకాయలపల్లి జట్టు నిలిచింది. రనర్స్ గా వెంకటరాజంపేట జట్టు నిలిచింది. మూడవ బహుమతి భువనగిరి పల్లె జట్టు కైవసం చేసుకుంది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ చింతకాయలపల్లె వెంకట రాజంపేట జట్ల మధ్యహోరాహోరీగా జరిగింది. విజేతలకు రాజంపేట డిఎస్పి నాంపల్లి సుధాకర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వి రమణ బహుమతులను ప్రధానం చేశారు. విన్నర్స్ కు 50 వేల నగదును వేల రూపాయల నగదును గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వి రమణ స్పాన్సర్ చేయగా, రన్నర్స్ కు సంభావు వినయ్ 30వేల నగదును, మూడో బహుమతిని స్థానిక టిడిపి నేత చంగల్రాయుడు 20వేల నగదును అందజేశారు. బహుమతి పదానోత్సవ వేడుకకు రాజంపేట ఎస్పీ నాంపల్లి సుధాకర్ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు గీతాంజలి వెంకటరమణను అభినందించారు ఎస్వి రమణ మాట్లాడుతూ క్రికెట్ పోటీలను ప్రారంభం రోజున తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రారంభించారని నెల రోజుల పాటు క్రీడాకారులు పోటీ తత్వంతో విజయవంతం చేశారని అన్నారు.టోర్నమెంట్లో ఉమ్మడి కడప, తిరుపతి జిల్లాలకు చెందిన 39 టీం లు పాల్గొన్నాయని అన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఏజీపీ, టి. లక్ష్మీనారాయణ,నేషనల్ వాలీ బాల్ కోచ్ షామీర్ భాష,నాగినేని నాగేశ్వర రావు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు,నామా హరి,రమణ నాయుడు ,గుగ్గిళ్ళ చంద్రమౌళి, మాజీ పిపి వెంకటసుబ్బయ్య, వెంకట స్వామి,చల్లా సుధాకర్ ,శ్రీను,గోపాల్ ,తోట రామయ్య,ఉద్దండం సుధాకర్ ,వరదయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా రాయలసీమ సంగీత, నృత్యోత్సవాలు



**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో నటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయసీమస్థాయి సంగీత నృత్యోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో రెండోరోజయిన ఆదివారం రాయలసీమతో పాటు పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, ఆధునిక జీవణంలో యువత మన సాంప్రదాయాలను మరచిపోతున్నారన్నారు. పట్టణంలో ప్రప్రథమంగా ఈ ఉత్సవాలను నిర్వహించడం హర్షణీయమని నటరాజ కళాక్షేత్రం నాట్యగురువు నాట్యవిశారద మోహిద్దీన్ ఖాన్ను అభినందించారు. పలువురు నృత్యకారులకు రాయలసీయ నృత్యరత్న. రాయలసీమ సంగీతరత్న అవార్డులను అతిధుల చేతుల మీదుగా అందచేశారు. అలాగే విద్యార్థులకు రాయలసీమ మణిదీపిక అవార్డులను అందించారు. పట్టణానికి చెందిన శ్రీచౌడేశ్వరిదేవి ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంభం పాములేటి రాయలసీమ సంగీత రత్న అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమి రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రాధేశ్యాం. కేంద్ర సాంస్కృతిక శాఖ సభ్యుడు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, ఎస్వీ సంగీత నృత్యకళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జమునారాణి, నాట్య కళాప్రపూర్ణ డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, రోటరీక్లబ్ 3160 జిల్లా గవర్నర్ సాధు గోపాలకృష్ణ, రాయలసీమలోని పలు ప్రాంతాలకు చెందిన నాట్య గురువులు, నాట్యకారులు, విద్యార్థులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**గాలివీడు, జనవరి 12(ప్రభాతవార్త):**



మండల పరిధిలోని శ్రీ వివేకానంద హైస్కూల్లో 2001-2002 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆర్ఆర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వపు విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో ఉంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందించేందుకు తీర్మానించుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత తోటి విద్యార్థులను, తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణ, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆర్ సునీల్ రెడ్డి

**నిమ్మనపల్లి, జనవరి 12 ప్రభాతవార్త**



మండలంలో ప్రతికూటమి కార్యకర్తను కాపాడుకుంటానని పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు కూటమి కార్యకర్తలకు అందేటట్లు కృషి చేస్తానని నూతనంగా బిజెపి పార్టీ తరఫున మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన రెడ్డివారి సునీల్ రెడ్డి అన్నారు స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో వివేకానంద స్వామి జయంతి సందర్భంగా మండల కార్యకర్తలు సమావేశం జరిగింది ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ సునీల్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల ఇన్చార్జ్ రమేష్ నాయుడు ఆకుల కృష్ణమూర్తి అరవ శంకరయ్య సోమశేఖర్ మదనమోహన్ రెడ్డి బాలకృష్ణయ్య శివ శేఖర్ రెడ్డి భారీ సంఖ్యలో బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

# ఆనందంగా ఆత్మీయ సమ్మేళనం

**తొండూరు, జనవరి 12, ప్రభాతవార్త :**



తొండూరు ఉన్నత పాఠశాలలో 1983 -84 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకుని సంభరపడ్డారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి రోజులను గుర్తుకు తెచ్చుకుంటూ నవ్వుల సంద్రంలో మునిగి తేలారు. పెద్దలంతా పిల్లలుగా మారి సందడి చేయడం గురువులను కూడా సంతోష పెట్టింది. మధ్యాహ్నం విందు భోజనం ఆరగించి ఆటపాటల్లో మునిగి తేలారు. పాఠశాలలో చిన్నారుల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. చివరగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. తమను ఉన్నత స్థాయికి చేర్చిన పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళమిచ్చారు. ఈ కార్యక్రమంలో 45 మందికి పైగా విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, నాటి గురువులు పి.శ్రీరామిరెడ్డి, బి. వెంకట్రామిరెడ్డి, టి. సి. గంగిరెడ్డి, డి. రంగారెడ్డి, డి. వి. కొండారెడ్డి ,ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కె. వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు జి. క్రిష్టారెడ్డి, రమణ పాల్గొన్నారు.

## మండల వైకాపా అధ్యక్షుడిగా రవీంద్రా రెడ్డి

**తొండూరు, జనవరి 12, ప్రభాతవార్త :**



మండలం వైకాపా అధ్యక్షునిగా భూమిరెడ్డి రవీంద్రారెడ్డి మరొకసారి నియమించ బడ్డారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను తొండూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు దేవర శ్రీనివాసులు రెడ్డి, సగభాల లక్ష్మిరెడ్డి, రాచుకుంట శ్రీనివాసులు, చల్లా రమేష్, యాడికి బాబు, తొండూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పులివెందుల వైకాపా కన్వీనరుగా హాల్ గంగాధర్ రెడ్డి

**పులివెందుల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :**



పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్గా దాసిరెడ్డి హాల్ గంగాధర్ రెడ్డి నియమించ బడ్డారు. రెండవసారి ఈ అవకాశం కల్పించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ మనోహర్ రెడ్డికి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తా అని గంగాధర్ రెడ్డి తెలిపారు.

## తొక్కిసలాటలో గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**రామసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త :**



వైకుంఠ ఏకాదశి రోజున దర్శనం కోసం టికెట్కోసం వెళ్లిన నరసాపురం గ్రామానికి చెందిన బక్తులు తొక్కిసలాట ఘటనలో గాయపడి స్విమ్స ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే షాజహాన్బాషా పరామర్శించి గాయపడ్డ వారికి సిఎం సహాయనిధి కింద రూ.5లక్షలు తిమ్మక్కకు, రెండులక్షలు చిన్నప్పయ్య, రూ.2లక్షలు రఘు, నరసమ్మ, గణేష్, వెంకటేష్ప, మునిరెడ్డిలకు ఎమ్మెల్యేచే చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రూపేష్రెడ్డి, సుధాకర్రెడ్డి, రెడ్డప్ప, మునిస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత



**వేంపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :**

ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు స్వామి వివేకానంద యువతకు నిరంతర స్ఫూర్తి ప్రదాత అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. స్వామి వివేకానంద 162 వ జయంతిని వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశాన్ని ప్రేమించాడని, నిద్రాణమై ఉన్న భారతీయ సమాజాన్ని జాగృతం చేశారన్నారు. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల విశిష్టతను అమెరికా,ఇంగ్లాండ్,తదితర దేశాలలో చాటి చెప్పిన భారత మాత ముద్దు బిడ్డ అని శ్లాఘించారు. సుభాష్ చంద్ర బోస్,మహాత్మా గాంధీ లాంటి ఎందరో మహనీయులు వివేకానందుని సూక్తులతో స్ఫూర్తిని పొందారన్నారు. వివేకానంద జయంతిని భారత ప్రభుత్వం 1984 లో జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయినా ఆ దేశపు యువతపై ఆధారపడి వుంటుందని తెలిపారు. ఈ సత్యాన్ని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వాలు యువత సాధికారిత కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశాయన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని, ఏడు నెలలైనా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి క్రింద పైసా కూడా విడుదల చేయలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి,, ఉత్తన్న, బద్రి, వేమయ్య, సుబ్బ రాయుడు, వెంకటేష్, మహబూబ్ బాషా, వేమా రాజా, నాగ రాజు, రవి,రమణ,వినయ్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## హోమియో వైద్యం సురక్షితమైనది

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన హోమియోపతి వైద్యుడు డాక్టర్ లక్ష్మీనరసయ్య తనను ప్రభుత్వ ఆయుష్ వైద్యుడిగా నియమించినట్లు తెలిపారు. తాను తన భార్య గత 15 సంవత్సరాలుగా ప్రొద్దుటూరు పట్టణంలో హోమియో వైద్యులుగా సేవలందించామన్నారు. తాను కడపలో హోమియో వైద్యశాలలో సహాయ ప్రొఫెసర్ గా సేవలందించానని త్వరలో ప్రభుత్వ హోమియో మెడికల్ ఆఫీసర్గా విధులు చేపట్టనున్నట్టు తెలిపారు. హోమియో వైద్యం సురక్షితమైనదని ప్రజలు హోమియో వైద్యం సేవలు వినియోగించుకోవాలన్నారు.

## జగన్ తిరుమల ఘటనపై శవరాజకీయాలు చేస్తున్నారు

**ములకలచెరువు, జనవరి 12 ప్రభాతవార్త**



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైకాపా ఓర్వలేక శవ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలలో ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితులను పరామర్శించి, బాధ్యులపై చర్యలు తీసుకుని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం ప్రకటించారన్నారు. గత వైసిపి హయాంలో కచ్చలూరు బోటు ప్రమాదంలో 46 మంది చనిపోయారన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోయేలా చేసి 40 మంది ప్రాణాలు పోయాయని అప్పుడు వైకాపా ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కోవిడ్ సమయంలో తిరుపతి రుయా హాస్పిటల్ లో ఆక్సిజన్ అందక వందలాది మంది చిన్నారులు ప్రాణాలు వదిలారు అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఎన్నో వైఫల్యాలు చేసి ఇప్పుడు తిరుమల ఘటనపై జగన్ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలి అన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం

**వేంపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :**

మానసిక వికాసానికి, శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు. ఆదివారం సంక్రాంతి పండుగ సంధర్భంగా వేంపల్లి లో క్రికెట్ టోర్నమెంట్ ను వేంపల్లి మండల పరిశీలకుడు రఘు నాథరెడ్డి, మండల అధ్యక్షుడు ముని రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, షబ్బీర్ లతో పాటు దాసరి రవిశం కర్ లు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని, క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్నారు. ఆటలు ఆడే సమయంలో గొడవలకు దిగకుండా శాంతి యుతంగా ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు నాగమల్లికార్జున, మహబూబ్ బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**




అన్నమాచార్య విశ్వవిద్యాలయం క్రికెట్ మైదానంలో ఆదివారము సంక్రాంతి సంబరాలు భాగంగా రాజంపేట, నందలూరు మండలాల విద్యార్థుల కోసం క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంటులో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రోచాన్స్ లర్ సి. అభిషేక్ రెడ్డి, సి. అభినవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ ప్రారంభించిన ప్రోచాన్స్ లర్ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాల కోసం సంరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ఇంతకుముందు నుంచే కృషి చేసిన ఈవెంట్ మేనేజర్లు డా. బి. నాగముని (ఫిజికల్ డైరెక్టర్), డా. కిషోర్ కుమార్, ఎన్. కె. దినేష్, ఎస్. సయ్యపుల్ల సేవలను ప్రోచాన్స్ లర్ అభిషేక్ రెడ్డి ప్రశంసించారు. మొత్తం 12 జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

# తనలా ఉన్నవారికి ఉపాధి ఇస్తూ..



ఒక్క అవకాశమివ్వండి. నా శరీరానికే సమస్య. నా మెదడుకు కాదు.. ఇంటర్వ్యూకు వెళ్లిన ప్రతిసారి అక్కడివారికి దిశా పాండ్యా చెప్పే మాటే ఇది! అయినా 17 తిరస్కరణలు తప్పలేదు. అలాంటి తను ప్రముఖ సంస్థల్లో పనిచేసింది. అథ్లెట్గా గుర్తింపు తెచ్చుకుంది. తనలా సమస్య ఉన్నవారికి ఉపాధి అవకాశాలూ చూపిస్తోంది. ఇంతకీ ఎవరీమె? ఎమిటామె సమస్య !

నాన్న సలహా మేరకు డిజెబిలిటీ సర్టిఫికెట్ తెచ్చుకుందామని గవర్నమెంట్ ఆఫీసుకి వెళ్లింది దిశ. ఒక కళ్లు లేని అమాయిని సాయమడిగితే తన దఖాస్తునీ పూర్తిచేసింది. అప్పుడా అమ్మాయి 'మీ సమస్యేంటి' అనడిగితే నేను 'మరుగుజ్జు' అని సమాధాన మిచ్చింది దిశ. అర్థం కాలేదా అమ్మాయి దీంతో 'నా కాళ్లూ చేతులూ మిగతావారి కంటే చిన్నగా ఉంటాయని చెప్పింది దిశ. దానికామె అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి కదా! అలాంటప్పుడు నీకు నువ్వు లోపమున్న వ్యక్తిగా ఎందుకు చెప్పుకొంటున్నావ్ అనడిగిందట. ఆలోచనలో పడిన దిశ సర్టిఫికెట్ తీసుకోకుండానే వెనుదిరిగింది. దిశ ఎత్తు 4.2అడుగులే. ఈమెది ముంబయి. జన్యులోపం కారణంగా అలా పుట్టింది. ఆటలన్నా, డాన్స్ అన్నా ప్రాణం. కానీ స్కూల్లో తోటివిద్యార్థులు చేర్చుకునేవారు కాదు. పెద్దయ్యేకొద్దీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏం చేసినా ఏడిపించేవారు. బయటికి వెళ్లాలంటేనే భయపడేది.

ఈ క్రమంలో కాలేజీలో ఫెయిల్ అయ్యింది.

**ఆటల్లోనూ అడుగుపెట్టి ....** ఆమె అమ్మానాన్నలదీ ఇదే సమస్య. అయినా కూతురిని అన్నింటా ప్రోత్సహించే వారు. అలాంటిది

ఆమె ఫెయిల్ అయ్యేసరికి తండ్రి దిగులుపడ్డాడు. ఆయన్నలా చూడలేకపోయింది దిశ. అందుకే ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రాఫిక్ డిజైనింగ్ చేసింది. ఆపై డిగ్రీ పూర్తయ్యింది. రెండు డిగ్రీలతో మంచి ఉద్యోగం ఖాయం. నాన్న ముందు గర్వంగా నిలబడొచ్చు అనుకుంటే.. అర్హతలన్నీ సరే కానీ.. మీరు ఉంటే ఇతరులు ఇబ్బందిగా ఫీలవుతారు అని తిరస్కరించేవారు. అర్హత ఉన్నా రూపం కారణంగా తిరస్కరించడంతో కుంగిపోయింది. దీంతో ఆమె తండ్రి మనకీ డిజెబిలిటీ సర్టిఫికెట్ ఇస్తారు. దాంతో అయినా ప్రభుత్వోద్యోగం పొందొచ్చు. ప్రయత్నించు అన్నారట. కానీ ఆ కళ్లు లేని అమ్మాయి మాటతో దాన్ని వదిలి సొంతంగా ఉద్యోగం ప్రయత్నించింది దిశ. హెచ్డిఎఫ్సీ, బిస్లరీ వంటి ఎన్నో సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్గా పనిచేసింది. ప్రస్తుతం రిచ్స్ ఇండియా క్రియేటివ్ హెడ్. అనుకోకుండా రైల్లో పరిచయమైన మరో వ్యక్తి స్ఫూర్తితో త్రో బాల్లో రాణించింది. నేషనల్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్,

మారథాన్లలోనూ పాల్గొంటోంది.

**వారికి సాయపడాలనే...** తనలా ఎంతోమంది ఇబ్బంది పడటం గమనించంది దిశ. వాళ్లకి సాయపడాలని 2018లో లిటిల్ పీపుల్ ఇండియా (ఎల్పిఐ) ప్రారంభించింది. దీనిద్వారా మరుగుజ్జులకు ఉద్యోగాలు, క్రీడల్లో అవకాశాలను చూపిస్తోంది. దీనికోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలనూ చేసుకుంది. సినిమాలు, సర్కస్లు.. కారణమేదైతేనేం పొట్టిగా కనిపిస్తే నవ్వేవారే ఎక్కువ. కానీ ఆ ప్రభావం వారిపై చాలా ఉంటుం దన్నది మర్చిపోతున్నారు. కాబట్టే, చాలా మంది తమ రూపాన్ని చూసుకుని బాధపడు తుంటారు. వాళ్లలో ఆత్మవిశ్వాసం నింపాలని ఎల్పిఐ ప్రారంభించా. ఏడుగురితో మొదలైన సంస్థలో ప్రస్తుతం 650 మంది సభ్యులున్నారు. ఉపాధి, క్రీడలు..నచ్చిన అంశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న నాలాంటివారికి సాయమందిస్తున్నా. దీనికోసం ఎన్జిఒలతోనూ కలిసి పనిచేస్తున్నా. పొట్టి అనేకాదు, ఇంకా ఎన్నో రకాలుగా ఏడిపించడం సహజమే దాన్ని మనం పట్టించు కున్నప్పుడే ఓడిపోతాం. అలాకాకుండా వాట న్నింటినీ పక్కకునెట్టి, చుట్టూ ఉన్న అవకాశా లను అందుకుంటూ ముందుకు సాగండి. విజేతలుగా నిలుస్తా' అంటోన్న 39 ఏళ్ల దిశ టెడెక్స్ స్పీకర్ కూడా.

# మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు



**ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్విక వేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టనట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని.** పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడిపోతారని, అది వారికే లాభాదాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహరిస్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశుపాలుని నూరు తప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్నప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయోపాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి, వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వగ్నుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసగ్నుడు. సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలోలుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహాఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్థునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వగ్నుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడు బలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు.

# మదనపల్లి బోధన ఆసుపత్రి ప్రైవేటీకరణను నిలిపివేయాలి

మదనపల్లి క్రైమ్, జనవరి 12 ప్రభాతవార్త.

మదనపల్లి బోధన ఆసుపత్రి ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బిఎస్పీ, సిపిఎం నాయకులతో కలిసి పత్రి ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ 100 సంవత్సరాలకు పైగా నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని ప్రయివేటుపరం చెయ్యడాన్ని ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఇక్కడ పని చేస్తున్న శాశ్వత వైద్యాధికారులను, సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చెయ్యడాన్ని ఖండిస్తూ సిబ్బందిని ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి ఒక్క రోజుకు సుమారు వెయ్యి నుండి 1500 మంది వరకు ఔట్ పేషెంట్లు వచ్చి, ఉచిత వైద్యాన్ని, శస్త్రచికిత్సలను పొందుతున్నారని. రక్తనిధి కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి మదనపల్లెలోనే ఉందన్నారు. మొదట రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లి మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయంపై ఉద్యమం కొనసాగుతుండగా, ఇప్పుడు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ప్రైవేటుపరం చేయడానికి రంగం సిద్ధం చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా ప్రైవేటుపరం చేస్తూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నాడన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ సంస్థలు ఒక్కటొక్కటిగా ప్రైవేట్ పరం అయిపోతున్నాయని వాపోయారు, మదనపల్లి



జిల్లా చేయకుండా గత ప్రభుత్వం మోసం చేస్తే కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు బిటి కళాశాలను యూనివర్సిటీ చేయకుండా భూముల కోసం ప్రైవేట్ ప్రైవేటీకరణ, అదేవిధంగా మదనపల్లి మెడికల్ కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బందిని తరలించి ప్రైవేటీకరణ కుట్రకు పాల్పడుతున్నాడన్నారు. ప్రస్తుత రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ ఇదే మదనపల్లి నియోజకవర్గంలో చదువుకొని ఈరోజు రాజకీయంగా ఆయన అనుభవిస్తున్న హోదా మదనపల్లి పెట్టిన బిక్ష అని, అయితే ప్రతిఫలంగా వైద్య శాఖ మంత్రిగా ఉంటూ మదనపల్లి మెడికల్ కళాశాల ప్రైవేట్ చేయడమే కాకుండా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కూడా ప్రైవేటుపరం చేస్తూ ద్రోహానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటీకరణకు వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో అన్ని వర్గాలను కలుపుకుంటూ ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, శర్మ బిఎస్పీ నాయకులు రమణ, బాలాజి, చంద్ర, శివ, అరుణ్, అనిల్, రెడ్డి, మహేష్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

# పదేపదే తనపై విమర్శలు వద్దు విచారణ చేపట్టి రుజువు చేయండి

ప్రొద్దుటూరు జనవరి 12 ప్రభాతవార్త

గత సార్వత్రిక ఎన్నికల ముందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డిలు తనపై చేసిన విమర్శలను అధికారం వచ్చిన అనంతరం కూడా పదేపదే అదే విమర్శలను చేయడం సరికాదని, విచారణ చేసి రుజువు చేయాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలపై అసత్య ఆరోపణలు చేసి ప్రజలను మభ్యపెట్టి విజయం సాధించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అదే విమర్శలు పదేపదే చేస్తుండడాన్ని ఆయన తప్పు పట్టారు. ప్రభుత్వం మీ చేతుల్లో ఉందని గతంలో తనపై ఆరోపించిన ప్రతి అంశంపై విచారణ చేసి రుజువు చేయాలని సూచించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గెలుపు ఓటమిలే ప్రామాణికం అన్నట్లుగా కొందరు టిడిపి నాయకులు మాట్లాడటం సరికాదన్నారు. తమ ఎమ్మెల్యే ఆరుసార్లు గెలిచారని, ఎలాంటి అవినీతి కార్యక్రమాలు చేయలేదని చేస్తే ప్రజలు ఆరుసార్లు గెలిపిస్తారా అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇప్పటికే 11 సార్లు పోటీ చేస్తే ఆరుసార్లు గెలిచి 5 సార్లు ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. తాను ఐదుసార్లు ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేశానని నాలుగు సార్లు విజయం సాధించానని తెలిపారు. కాబట్టి గెలుపు ఓటములు ప్రామాణికంగా తీసుకోవడం టిడిపి నాయకుల అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే వరద ఆయన తనయుడు కొండారెడ్డిల అవినీతి అంతా ఇంతా కాదన్నారు. ప్రధానంగా ప్రస్తుత టిడిపి నాయకులు ఇ



వి సుధాకర్ రెడ్డి నంద్యాల కొండారెడ్డిల ఆర్థిక లావాదేవీలలో ఇవి సుధాకర్ రెడ్డి పై దాడి చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తిరిగి ఇవి సుధాకర్ రెడ్డి పార్టీలోకి చేర్చుకునేందుకు ఇవ్వవలసిన డబ్బు ఇచ్చి టిడిపిలో చేర్చుకున్నారని విమర్శించారు. ఒక పథకం ప్రకారమే నిమ్మకాయల సుధాకర్ రెడ్డి భూమికి అనుమతులు రాకుండా అడ్డుకున్నారని గత ఆరు నెలలుగా ఆయనను వేధింపులకు గురి చేశారని విమర్శించారు. నిమ్మకాయల సుధాకర్ రెడ్డి భూమి విషయంలో తాను చేసిన ఆరోపణలను నంద్యాల కొండారెడ్డి అంగీకరించారని, కేవలం రాధాస్వామి సాక్షిగా తాను ఇప్పటివరకు డబ్బులు తీసుకోలేదని మాత్రమే చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ జ్యేష్టాది శారద మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్ట బాలాజీ పాతకోట వంశీధర్ రెడ్డి గుర్రం లావణ్య నాయకులు నల్లదేసి జంగమయ్య కంభం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కౌండిన్య స్కాలర్షిప్‌కు ఎంపికైన గౌరవం సౌమ్యనాథ్




కలకడ జనవరి 12 ప్రభాతవార్త ః

ప్రతిష్టత్మకమైన కౌండిన్య స్కాలర్షిప్ కు మండలంలోని కదిరాయ చెరువు గ్రామానికి చెందిన గౌరవం సౌమ్యనాథ్ ఎంపిక అయినట్లు ట్రస్ట్ చైర్మన్ ఎం వి నారాయణ తెలిపారు. ఇంజనీరింగ్ లో సెమిస్టర్ లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వీరికి ఐదు వేల రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రంను నేడు గుంటూరులో అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ తమ యొక్క సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గోకులాల నిర్మాణంతో క్షీర సాగరమే



తంబళ్లపల్లె జనవరి 12 ప్రభాతవార్త ః

కరువు ప్రాంతమైన తంబళ్లపల్లెలో రైతుల జీవనాధారమైన పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన గోకులాల నిర్మాణంతో ప్రతి పాడి రైతు ఇంటా క్షీర సాగరమేనని తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని గోపిదిన్నె దళితవాడలో పల్లెపండుగలో నిర్మించిన గోకులాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ముందుకు దూసుకుపోతున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సహాయాన్ని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ రెడ్డి, సిద్ధమ్మ, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాలశివకుమార్, వీరాంజనేయులు, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, ఆనంద్, లక్ష్మి నారాయణ నాయుడు, కాలా నారాయణ, శివ కుమార్ నాయుడు, నరసింహులు కార్యకర్తలు పాల్గొన్నారు. తంబళ్లపల్లె వారపు సంతలో నిర్మించిన గోకులాన్ని మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కొటాల శివకుమార్‌లు ప్రారంభించగా మాజీ జెడ్పిటిసి రామచంద్ర, పురుషోత్తం, కృష్ణమూర్తి నాయుడు, గురుమూర్తి, సురేంద్ర, ఆదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి,రామలింగారెడ్డి,ధనశేఖర్, గంగుల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, రామాంజులు, బిజెపి శంకర్ రెడ్డి, మస్తాన్, పీర్ల మాబు, ఐసుల కిట్ట, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:



పట్టణంలోని ఇస్లాంపురం వీధిలో ముక్తియార్ కార్యాలయం నందు ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వియస్ ముక్తియార్ చేతుల మీదుగా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముక్తియార్ మాట్లాడుతూ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు ఫారూక్ శుబ్లి మైనార్టీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్యాయానికి గురవుతున్న వారికి న్యాయం చేయడానికి ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు.అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీల సమస్యల పైన మైనార్టీ కి రావలసిన ప్రభుత్వ పథకాల పైన రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు న్యాయం చేయాలని పలుసార్లు ముఖ్యమంత్రి కలవడం జరిగింది కావున మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి మనమందరం చేయిత అందించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రమైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధి కడప జిల్లా ఇన్చార్జ్ నాసిర్ భాషకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధి ఎండిఅయుబ్ ఖాన్ కొత్త కొట్టాలవిద్యా కమిటీ చైర్మన్ సత్తార్, మొదంపల్లి విద్యా కమిటీ చైర్మన్ లాలు భాష,రహమాన్,మహబూబ్ బాషా,పవన్ కుమార్ రెడ్డి,మైను,ఫరాన పాల్గొన్నారు.

## లగిశెట్టి సిద్దయ్యకు నివాళులు అర్పించిన అకేపాటి



సుండుపల్లె, జనవరి12,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం, లగిసెట్టి పల్లెలో వైఎస్ఆర్సిపి కార్యకర్త లగిశెట్టి శంకర్ కుటుంబ సభ్యుడు లెగిసెట్టి సిద్దయ్య భౌతిక కాయానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, రెహమాన్ ఖాన్, జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షుడు చంద్రా నాయక్, సర్పంచ్ రామ జయచంద్ర, ఎంపీటీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు

రామసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం రాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామమందిరంలో బాలరాముని వార్షికోత్సవంలో భాగంగా అన్ని రామాలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వీటిని భక్తులకుపంచిపెట్టి స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు



మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :

పట్టణంలోని గ్రీన్‌హార్ద్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు వాల్మీకి సంఘ రాష్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, బెల్లె రెడ్డిప్రసాద్‌లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ యువత అందరికి స్పూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇచ్చిన స్పూర్తితో ఎంతో మంది యువత స్వాతంత్ర్య సమరయోదులుగా మారి భారతదేశానికి స్వేచ్చా స్వాతంత్రాన్ని తెచ్చారని కొనియాడారు. వివేకానందున్ని యువత స్పూర్తిగా తీసుకొని ఆయన బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో డ్యాన్స్ రెడ్డప్ప, కోన భాస్కర్, జయచంద్రా, మల్లికార్జునాయుడు, గుత్తికొండ త్యాగరాజ, ఆదెప్ప, దయ్యాల శ్రీనివాసులు, మంజునాథ్, పారపట్ల, నరసింహులు, జగదీష్ పాల్గొన్నారు.

## అసమానత్వానికి మూలమైన కులాన్ని నిర్మూలించాలి

మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :

భారతీయ సమాజంలో కులవర్ణ జెండర్ అసమానవత్వానికి మూలకారణమైన కులవ్యవస్థను నిర్మూలించాలని భారతీయ అంబేద్కర్ సేన 13వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన కుల నిర్మూళన చైతన్యసభలో వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్తానిక కాలనీగేట్ వద్ద అంబేద్కర్ ప్రాంగణంలో కులదహనం కుల నిర్మూళన చైతన్య సభను నిర్వహించారు. పట్టణంలో ముందుగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సభలో కులదహణంపై పాటలు, నృత్యప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బాస్ వ్యవస్తాపకులు తన 13ఏళ్ళ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కులాన్ని నిర్మూలించు, సమాజాన్ని ఏకం చేయి అన్న కాన్సీరాం ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కులవ్యవస్థ చాతుర్వర్ణ వ్యవస్థకు ప్రతీకగా బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శివప్రసాద్, కొమ్ముపాలెం శ్రీనివాస్, పోతబోలు రెడ్డప్ప, మొండెం శ్రీనివాసులు, గణపతి, రమణ, తాతయ్య, రమణ, ముత్యాలమోహన్, సూరి, బాస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తాం



ప్రొద్దుటూరు జనవరి 12 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీన మరింత బలోపేతం చేస్తామని జనసేన జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం స్థానిక 18 వ వార్డు కౌన్సిలర్ ఎల్లాల మహమ్మద్ గౌస్‌ను ఆయన సాదరంగా ఆహ్వానించి జనసేన పార్టీ కండువా వేశారు. ఈ సందర్భంగా ఎల్లాల మహమ్మద్ గౌస్‌తో పాటు వార్డులోని సుమారు వందమంది కార్యకర్తలు వైసీపీ నుండి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మహమ్మద్ గౌస్ చేరికతో జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. 18 వ వార్డు కే పరిమితం కాకుండా ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 41 వార్డులలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ విషయంలో కూడా చాలామంది ఆయన గత చరిత్రను చెప్పిన ప్రస్తుతం జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన సందర్భంగా ఆయనను పార్టీలోకి తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి కోసం తాను ఓడిపోవడానికి కూడా సిద్ధపడ్డ ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసేన నాయకులు జిలాని భాష రవి కళ్యాణ్ రెడ్డి సుంకర మురళీకృష్ణ ఎర్రగుంట్ల జగదీష్ గౌస్ ఆవుల భాస్కర్ లక్ష్మీనరసయ్య కృష్ణమూర్తి వెంకటపతి న్యాయవాది రమేష్ రామారావు మరియు ఇతర నియోజకవర్గ నాయకులు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

పీలేరు, జనవరి 12 ప్రభాతవార్త ః



యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథ రెడ్డి ఎంపీటీసీ కంభం నరసింహారెడ్డి లు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తిరుపతి రోడ్డు వివేకానంద సర్కిల్ వద్ద వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద సూక్తులు ఆదర్శనీయమని అన్నారు. హిందుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహాత్ముడు స్వామి వివేకానంద అని అన్నారు. నేటి యువత స్వామి వివేకానంద సూచనలను పాటించి దేశ భవితకు పునాది కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రతి సంవత్సరం వివేకానంద జయంతి కార్యక్రమం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తెలుగుదేశం పార్టీ నాయకుడు చాపల సూరి, స్థానిక ఉపాధ్యాయుడు సుదర్శన్ నాయుడు, స్వాతంత్ర్య సమరయోధులు, అభిమానులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:

స్థానిక సగర సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాదాస మురళి ఆధ్వర్యంలో జిల్లా సగర సంగం క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్సీ బీసీ నాయకుడు బచ్చల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ సగర కులస్తులు అందరూ ఐక్యతతో ఉండి అన్ని రంగాలలో ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సగర కులస్తులకు రాజ్యాంగమైన పదవులు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో నిష్పత్తి ప్రకారం వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పంచగల మురళి, బెదుదురు రామకృష్ణ, ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, మోడబోయిన హరి, రాష్ట్ర సగర జేఏసీ సభ్యులు సుబ్బరాయుడు, మొగలి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఉల్లి కంటి సూర్యనారాయణ, యువ నాయకులు విగ్నేష్, రవి పాల్గొన్నారు.

## యువతకు వివేకానందుడు స్ఫూర్తి

వీరబల్లి, జనవరి 12 ప్రభాత వార్త:



స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వీఆర్డియెస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక యెస్డికెఆర్ డిగ్రీ పిజి కళాశాలలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. యువతీ, యువకులు అన్ని రంగాల్లో రానిస్తూ ఆదర్శ వంతులుగా నిలుస్తున్నారన్నారు. వీఆర్డియెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు యువశక్తి అనేది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్షంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేల భారతీయ సంస్కృతి సంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం గుర్తించేల ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ యెస్ యెస్ విద్యార్థులు అలికుమార్, సతీష్, నాగార్జున, యస్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

## కోడి పందాలు, పేకాటలపై ఉక్కు పాదం

కలకడ జనవరి 12 ప్రభాతవార్త ః

పందాలు, పేకాట ఆటలపై ఉక్కు పాదం మోపి మండలంలో నియంత్రించడం జరుగుతుందని ఎస్సై రామాంజనేయులు పేర్కొన్నారు. కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురునాథ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందేలు, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామాంజనేయులు గారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సూచించారు. కోడిపందేలు, పేకాట, గుండాట, చక్కా బొమ్మ ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తుల తయారీదారులు మరియు పేకాట శిబిరాల నిర్వహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు.

దీనివలన పండగ పూట వారి కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండల పరిధిలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.

## కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

అట్లూరు జనవరి 12 ప్రభాత వార్త :



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని 12 గ్రామపంచాయతీలలో ఎక్కడైనా కోడిపందాలు కాని పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, ప్రోత్సహించిన లేదా సాంప్రదాయాల క్రీడల పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు తోడ్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అట్లూరి ఎస్సై రామకృష్ణ స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి కానీ కోడి పందాలు, పేకాట వంటి కార్యక్రమాలు మన సంస్కృతి సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు. ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయని మన యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి అని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు.

## మిని గోకులం ప్రారంభించిన ఎమ్మెల్యే



మైదుకూరు, జనవరి 12, ప్రభాతవార్త:

మండలంలోని శివపురం గ్రామ పంచాయతీలో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మిని గోకులం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ శ్రీధర్ నాయుడు,ఏ.పి.డి సుబ్బారెడ్డి,వెటర్నరీ ఎ.డి గురివి రెడ్డి,ఏ.పి.ఓ మైదుకూరు మండలం,టిడిపి ఇన్చార్జి భీమయ్య,సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు మరియు అధికారులు ఉపాధి సిబ్బంది, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు



వాల్మీకిపురం, జనవరి 12 ప్రభాతవార్త ః

ఆదివారం పట్టణ శివారు ప్రాంతంలోని రైతు హరి వ్యవసాయ భూమి వద్ద తెదేపా నాయకుల అధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నిర్మించుకున్న గోకులం షెడ్డును తెదేపా సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి రాజేంద్రచారితో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొనసాగుతుందని, రాబోవు రోజుల్లో రైతు సంక్షేమం కోసం తెదేపా అనేక పథకాలను అమలు చేయబోతుందన్నారు. తదుపరి పశువులను అలంకరించి, విశేష పూజలు నిర్వహించి, తెదేపా నాయకులు అందరూ కలిసి కట్టుగా సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్ కోసూరి చంద్రమోళి, పీవీ నారాయణ, మురళి, కోసూరి రమేష్ కేకే నాయుడు. టమోటా రామచంద్ర, రామాంజులరెడ్డి, గోవిందు తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



వాల్మీకిపురం, జనవరి 12 ప్రభాతవార్త ః

భారతీయ సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మిక దార్శనికుడు, తత్వవేత్త స్వామి వివేకానంద స్వామి అని జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వామి వివేకానంద జయంతిని జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవికుమార్ వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి వివేకానంద స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనివాళులు అర్పించారు అనంతరం ప్రభుచరణ్ మాట్లాడుతూ భారతదేశంలో రెండు విషయాల్లో మార్పులు రావాలని పిలుపు నిచ్చారని ఒకటి మహిళా సాధికారకత, రెండు పేదరికాన్ని నిర్మూలన జరగాలని తలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సోని, నర్సులు నీలిమ, సర్తాజ్, రాణి, హిమబిందు, చంద్రకళ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బోరు మోటర్ల కేబుల్ వైరు చోరి

చిన్నమండెం జనవరి 12 ప్రభాతవార్త:

మండలంలోని బోనుమల గ్రామం కాయలవాండ్ల పల్లి,నాగురువాండ్ల పల్లె రైతులకు చెందిన దాదాపు 10 వ్యసాయ బోరు మోటర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ కేబుల్ వైరును శనివారం రాత్రి దొంగలు చోరీ చేసారు.ఈ సందర్భంగా స్టాటర్ నుండి బోర్ మోటర్ కు వెళ్ళు వైరును దొంగలు కత్తరించి తీసుకెళ్లారు. ప్రతి మోటర్ వద్ద దాదాపు 20 నుండి 50 మీటర్ల వరకు చోరీ జరిగింది. దీంతో రైతులకు వేలాది రూపాయల నష్టం వాటిల్లింది. రైతులు లబోదిబోమంటున్నారు. ఇటీవల పడమటికోన గ్రామంలో కూడా వైరు చోరీ జరిగింది.ఈ సంఘటనలపై రైతులు పోలీసులకు పిర్యాదు చేసారు. తగుచర్యలు చర్యలు తీసుకొని దొంగలను పట్టుకుని ఇలాంటి చోరీలు జరగకుండా చూడాలని రైతులు కోరారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి

సుండుపల్లి, జనవరి 12, ప్రభాతవార్త:



దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లేవండి మేల్కొనండి లక్ష్యం చేరే వరకు ఆగకండి అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగ నితిన్, మహేష్, శివ, అర్ష, నవీన్, చింటూ తదితర యువకులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

పీలేరు జనవరి 12 ప్రభాతవార్త ః



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సిఐ యుగంధర్ తెలిపారు ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో కోడిపందాలు పేకాట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా మండలంలో పోలీసులు స్పెషల్ పార్టీలు రూట్ మొబైల్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజలందరూ ఇటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని సిఐ కోరారు.

# పశువుల షెడ్లను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి






**రాయచోటి, జనవరి 12 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రద్ రెడ్డి ఆదివారం రాయచోటి మండల పరిధిలోని గుంతిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మూడు పశువుల షెడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం పశువుల షెడ్లను మంజూరు చేయడం జరిగిందని పాడి రైతులు పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువమంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుసంవర్ధక శాఖ అధికారులు బాగా పనిచేయాలన్నారు. పశువుల షెడ్లు నిర్మించడం వల్ల ఎండాకాలం, వానాకాలంలో పశువుల సంరక్షణకు ఈ షెడ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

# నూతన ఇంద్రప్రస్థ వెంచర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మైదుకూరు, జనవరి 12, ప్రభాతవార్త:**

నంద్యాల రోడ్డు నేషనల్ హైవే పక్కన వెలిసిన డిటిసిపి అనుమతి కలిగిన విల్లా ఫ్లాట్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ ఎంఎల్ఎన్ ఇంద్రప్రస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం సభా వేదికపై మాట్లాడుతూ మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఇంద్రప్రస్థ ఎండి పెరుగు వీరనారాయణయాదవ్ ఇక్కడ ప్రజలపై నమ్మకముతో హైదరాబాదు లాంటి నగరాల్లో పెట్టుబడి పెట్టి అనుభవం ఉన్న వ్యక్తి మైదుకూరు నియోజకవర్గ ప్రజలకు ఏదో చేయాలని తపనతో ధైర్య సాహసాలతో ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టి వ్యాపారం ప్రారంభించడం వల్ల ఈ ఏరియా మరింత అభివృద్ధి చెందుతుందని ఎంఎల్ఎన్ ఇంద్రప్రస్థ నేషనల్ హైవే పక్కన మంచి వాతావరణం లో 22 ఎకరాల్లో పైగా విలాసవంతమైన వెంచర్ సౌకర్యాలు అద్భుతంగా కల్పించి మైదుకూరు పట్టణానికి అభివృద్ధి దిశగా ఆయన సహకారాలు అందించడం అంతేకాకుండా పట్టణంలో బిజెపి నాయకుడు మాచనూరు సుబ్బరాయుడు కూడా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఇంద్రప్రస్థ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఇంద్రప్రస్థ ఏం.డి పెరుగు వీర నారాయణ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని చాపాడు మండలం అల్లాడు పల్లి దేవ



లాలు నా స్వగ్రామం అయితే ఉద్యోగరీత్యా హైదరాబాదులో స్థిరపడి అక్కడే రిటైర్మెంట్ కావడం వ్యాపారంలో స్థిరపడి ఉండడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో కృషి ఉందని అంతేకాకుండా ఇక్కడ పెద్దలు, అధికారులు, అనధికారులు, రైతులు, ప్రజలు, మాతోటి మిత్రులు సహాయ సహకారాలతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 12.01.2025న ఈ ఒక్క రోజు ఓపెనింగ్ సందర్భంగా ఫ్లాట్స్ బుక్ చేసుకున్న వారికి 10 గ్రామ్స్ గోల్డ్ ఆఫర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కస్టమర్లు, ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలి

**మదనపల్లెక్రైం, జనవరి 12 ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం స్వామివివేకానంద 162వ జయంతి పురస్కరించుకుని మదనపల్లె ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భయంతో దేన్ని సాధించలేమని, భయంలోనే చావువుందని, కనుక భయాన్ని విడనాడాలని స్వామి వివేకానంద బోధించటం జరిగిందన్నారు. ఏదైన పని చేసే ముందు మన దృష్టిని పరిష్కారంపై వుంచాలని సూచించాలన్నారు. చేసేది చిన్న పని అయినా లక్ష్యం పైన శ్రద్ధ చూపాలన్నారు. హిందుమతాన్ని అమెరికాలో పరిచయం చేసిన గొప్పవ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.

**హెల్పింగ్ మైండ్స్ అధ్వర్యంలో...**

హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబుబక్కర్ సిద్దిక్ అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబూ మాట్లాడుతూ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అన్నారు. ఆయన జయంతిని భారత ప్రభుత్వం



1984లో జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించటం జరిగందన్నారు. కార్యక్రమంలో ఆర్టిస్ట్ మురళి, నవజీవన్ సొసైటీ జి.కృష్ణమూర్తి, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పురుషోత్తం, దినకర్, బావాజాన్, హర్ష, చైతు, జోగి, ఆజామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అపస్ అధ్వర్యంలో.....** స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సొసైటీ కాలనిలో అపస్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రెడ్డిశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డిల అధ్వర్యంలో నిర్వహించారు.

## కోడి పందేలు,జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

**ప్రత్యేక టీమ్‌లుచే పర్యవేక్షణ**

**సంక్రాంతిని శాంతియుతంగా జరుపుకోవాలి**



**పులివెందుల, జనవరి 12, ప్రభాతవార్త :**

పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు సంక్రాంతి పండుగను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలి అని పండుగను పురస్కరించుకొని ఎవరు కోడి పందేలు కానీ జూదం కానీ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డీఎస్పీ బుక్కే మురళి తెలిపారు. కోడి పందేలు, మంగతాయి వంటి వాటిని నిషేధించడం జరిగిందని వీటిని జరగ కుండా అరికట్టేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. పోలీస్ సిబ్బందికి ఎవరికి ఈ మూడు రోజులు సెలవు ఇవ్వడం జరగదు అని అన్నారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. పండుగ వేళల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా, కోడి పందేలు, జూదం ఎక్కడైనా నిర్వహిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ వెంకట రమణ ,అర్బన్ ఎస్సై నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:**



పట్టణంలోని లోని వేదాంత లక్ష్మయ్య ఆశ్రమంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అనుపమ నందన్ జి మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతటా చాటిన స్వామి వివేకానంద జయంతిని జనవరి 12న భారతీయులందరూ జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారన్నారని స్వామి వివేకానంద అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్తని ఆయన బోధనలు యువతకు స్ఫూర్తి మంత్రాలుగా ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయని హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వాసంతి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జున రావు, డాక్టర్ లక్ష్మీ నరసయ్య, కాల్వ చలపతి, నాగముణి రెడ్డి, మార్కండేయ పాల్గొన్నారు.

## రాయితీ రుణాలకు ధరఖాస్తులను చేసుకోండి

**దువ్వూరు, జనవరి 12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలు, కాపు సామాజిక వర్గాలకు రాయితీ రుణాలకు సంబంధించిన యూనిట్‌ను మంజూరు చేసిందని వాటిని ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. బీసీలకు 30యూనిట్లు కేటాయించగా, వాటిలో దువ్వూరు గ్రామీణ బ్యాంక్ 10, ఎస్‌బిఐ 4, గుడిపాడు 7, కానగూడూరు 5, చింతకుంట బ్యాంక్‌కు 4కేటాయించినట్లు తెలిపారు. అలాగే కాపు సామాజిక వర్గానికి కేటాయించిన 9యూనిట్లలో దువ్వూరు గ్రామీణ బ్యాంక్‌కు 3, కానగూడూరుకు 2, గుడిపాడుకు 1, చింతకుంటకు 1, దువ్వూరు స్టేట్‌బ్యాంక్‌కు 2కేటాయించారన్నారు. అర్హత గల వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించి రాయితీ రుణాలను ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సంగీత రత్న అవార్డును అందుకున్న కంభం పాములేటి




**ప్రొద్దుటూరు జనవరి 12 ప్రభాతవార్త**

శ్రీ నటరాజ కళాక్షేత్రం నాట్య విశారద మాషా మోహిద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో స్థానిక నామ ఎరుకులయ్య ఆశ్రమంలో నిర్వహిస్తున్న రాయలసీమ నృత్యోత్సవాలలో ప్రొద్దుటూరు కు చెందిన శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అధినేత కంభం పాములేటికి ఆదివారం సంగీతరత్న అవార్డును అందించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడుతూ తగిన ప్రోత్సాహం అందించ గ్రామంలో అవార్డును అందించినట్లు నాట్య విశారద మోదిన్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఆడిటర్ సాధు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మినీ గోకులాలు ప్రారంభం



**కాశినాయన, జనవరి 12, ప్రభాత వార్త**

శ్రీ అవధూత కాశినాయన మండలంలోని వరికుంట్ల,గంగనపల్లె, మిద్దెల, ఉప్పలూరు గ్రామాల్లో ఆదివారం ఎంపీడీఓ మైథిలి,టీడీపీ మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యం లో మినీ గోకులాలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..పల్లె పండుగ లో బాగంగా ఏర్పాటుచేసిన మినీ గోకులాలు రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు. రైతుల పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వ సహకారం అందిస్తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు పోలిరెడ్డి, నరసింహారెడ్డి,క్రిష్ణ రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుడు స్వామి వివేకానంద

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల మాట్లాడుతూ వివేకానందుడు మన దేశంలోనున్న భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తిని నిత్య చైతన్య మూర్తని లేవండి, మేల్కొనండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి అంటూ తన ప్రభోదాత్మక బోధనలతో యువతకు ఆదర్శంగా నిలిచారు. వారి ఆశయ సాధనకు సాధనకు మనం దరం కృషి చేయాలన్నారు. ఇంకా కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, కోశాధికారి గంగాధర్, ఉపాధ్యక్షులు సాయికుమార్, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయులు ఓబులేసు, కురుకూటి సుధాకర్, రామచంద్రారెడ్డి, బాబా, షేక్షావలి పాల్గొన్నారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

**కడప కార్పొరేషన్ జనవరి 12 ప్రభాతవార్త:**



శిల్పారామంలో మిస్బా మూవీ సహకారంతో సాంస్కృతి కళా వేదిక మీద కడప నగరానికి చెందిన కిషోర్ బృందం తమ ఆటపాట డాన్సులతో ప్రేక్షకులను అలరించినాయి. శాస్త్రీయ, జానపద నృత్యాలు, సినీ స్టెప్పులతో అదరగొట్టారు. బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే, వస్తావా జానకి, పల్సర్ బైక్ వంటి పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండు సందర్భంగా సాంస్కృత కార్యక్రమాలు బుధవారం వరకు సా.5 గం వరకు నిర్వహిస్తామన్నారు. అలాగే గంగిరెద్దులు ఆటలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్ వైజార్ మధుసూదన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్పారామంలో ముగ్గుల పోటీలు



**పులివెందుల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :**

శిల్పారామం లో ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహాలక్ష్మీ ఫర్టిలైజర్స్ యజమాని మనోహర్ సహకారంతో నిర్వహించిన చుక్కల ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా వై. నాగలక్ష్మి, బి. శిరీష, డి.లోహిత లకు బహుమతులను ఈ నెల 14వ తేది మంగళవారం సంక్రాంతి పండుగ రోజు ముఖ్య అతిథిల చేతుల మీదగా అందచేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులను మహాలక్ష్మి ఫర్టిలిజర్స్ యజమాని మనోహర్ గారి చేతులు మీదగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు గంగా దేవి, అనితా, భవ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం



**పులివెందుల, జనవరి 12, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని తుంగభద్ర హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, పులివెందుల పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. ఆదివారం పులివెందుల మండలంలోని ఎర్రిపల్లెలో రెండు మినీ గోకులాలను హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మండల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డిలు ప్రారంభించారు. అంతకు మునుపు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన జోగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి లకు గ్రామానికి చెందిన తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకుల నిర్మాణానికి గ్రామాల్లోని రైతులు 10 శాతం అంటే రూ.23 వేల రూపాయలు చెల్లిస్తే మిగిలిన సొమ్ము ప్రభుత్వం ఇస్తుందన్నారు. నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లోని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదు అని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం నిలిపివేసిన సబ్సిడీ డ్రిప్ లను మళ్ళీ తిరిగి రైతులకు మంజూరు చేయడం జరిగింది అని వచ్చే రెండు నెలల్లో రైతు పెట్టు బడి నిది కింద రూ.20 వేలు అందించడం జరుగుతుంది అని , మోటార్లకు మీటర్లు బిగించడం రద్దు చేయడం జరిగింది అని, పాత పంటల భీమా పద్ధతిని అమలు చేయడం జరిగింది అని ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రైతుల కోసం ప్రవేశ పెడుతోంది అన్నారు. కావున రైతులు అందరూ వీటిని వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిడిఓ, తెదేపా గ్రామనాయకులు జనార్దన్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సక్రాంతి పండుగ సందర్బంగా చీరల పంపిణీ



**సుండుపల్లె, జనవరి12,ప్రభాతవార్త:**

మానవతా సేవా సంస్థ చైర్మన్ మిన్నం రెడ్డి గంగిరెడ్డి సహకారంతో మాజీ జెడ్పిటిసి ఎర్రపు రెడ్డి జయమ్మ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. అనంతరం సంస్థ సభ్యులు అందరూ కలిసి మిన్నంరెడ్డి పార్వతమ్మ, జయమ్మలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హరిబాబు, డైరెక్టర్లు నాగేశ్వర,రవీంద్రనాథ్ రెడ్డి,రెడ్డప్ప నాయుడు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

# పూర్వ విధ్యార్ధుల సమ్మేళనం

**దువ్వూరు, జనవరి 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని చైతన్య హైస్కూల్లో చదవిన 2005-2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విధ్యార్ధులు కానాల మినీ ఫంక్షన్ హాల్‌లో గెట్ టూ గెదర్ నిర్వహించారు. ఇప్పటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పూర్వపు విధ్యార్ధుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా వారు ఒకరికి ఒకరు యోగక్షేమాలను తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మిదేవి, పాఠశాల కరస్పాండెంట్ రామ మోహన్, తోటి ఉపాధ్యాయులు, పూర్వపు విధ్యార్ధిని, విధ్యార్ధులు కార్తీక్, సుబ్రమణ్యం, భక్త ప్రహ్లాద్, మల్లికార్జున, స్నేహలత రెడ్డి, స్రవంతి, మధు, రవి, మహబూబ్ బాషా, అశ్విణి, లక్ష్మీ నారాయణమ్మ, పీఎల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం, జనవరి 12ప్రభాతవార్త:**

మండలం, వండాడి గ్రామం ఎర్రగాట్లవాండ్లపల్లెలో 2 గోశాలలు, 2 బోర్ మోటార్‌లను ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వండాడి గ్రామంలో అధిక నీటి సమస్య ఉండటంతో నూతన బోరు వేసి మోటార్ బిగించి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇందు కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మంత్రివర్యులు వండాడి గ్రామంలో రెండు గోశాలలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వండాడి బాబురెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 7500 కిలోల లోపు బరువైన వాహనాలకు ఎల్ఎంవి లైసెన్సు చాలు

**(గతంలో సుప్రీం కోర్టు తీర్పు ప్రాతిపదికగా-రాజస్థాన్ హైకోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, జనవరి 12 ప్రభాతవార్త:**

రవాణా వాహనాలలో 7500 కిలోల లోపు బరువున్న వాటిని నడిపేందుకు లైట్ మోటారు వెహికల్ (ఎల్ఎంవి) లైసెన్సు సరిపోతుందని రాజస్థాన్ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తరహా వాహనాల కోసం విడిగా లైసెన్సు అవసరం లేదని కూడా పేర్కొంటూ తక్కువ బరువున్న తేలికపాటి రవాణా వాహనానికి ఎల్ఎంవి డ్రైవింగ్ కోసం జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్సు తప్ప మరో లైసెన్సు కూడా అవసరం లేదని హైకోర్టు ధృవీకరించింది. 1988వ సం॥రం॥పు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్-10(2) క్రింద ఎల్ఎంవి లైసెన్సు మంజూరు చేయవచ్చని కూడా పేర్కొనింది. రవాణా వాహనాన్ని నడపడానికి ప్రత్యేక అనుమతి పొందాల్సిన అవసరం లేదు. ఎల్ఎంవిని నడిపేందుకు ఓ డ్రైవర్‌కు లైసెన్స్ వుంటే అటువంటి తరగతికే చెందిన అదే తరహా వాహనాన్ని ఎటువంటి అనుమతి లేకుండా నడుపవచ్చని రాజస్థాన్ హైకోర్టు జోధ్‌పూర్ బెంచ్ వివరణ ఇచ్చింది. కార్మికులకు పరిహారం అనగా వర్క్ మెన్ కాంపెంజేషన్ వ్యవహారాల కమీషనర్ ఇచ్చిన తీర్పుపై యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ దాఖలు చేసిన అప్పీలుపై ఉన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కేసులో ప్రతివాదుల క్లెయిం పిటీషన్‌కు అనుకూలంగా కమీషనర్ తీర్పునిచ్చారు. ప్రతివాదులకు పరిహారం మొత్తాన్ని కూడా చెల్లించాలంటూ ఆ తీర్పులో ఆదేశించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆ వాహనాన్ని నడుపుతూ వున్న డ్రైవర్‌కు ఎల్ఎంవిలను నడపడానికి మాత్రమే లైసెన్స్ వున్నదని, అయితే ప్రమాదానికి గురైన ఇన్సూరెన్స్ (భీమా) వాహనం మాత్రం రవాణా వాహనం అని, ఈ కేసులో కంపెనీ తరుపున న్యాయవాది అభ్యంతరం లేవనెత్తగా ఈ కారణంగా భీమా కంపెనీ నిబంధనలను ఉల్లంఘించినట్లయిందని, పరిహారం చెల్లింపు కుదరదని ప్రతివాదులకు అనుకూలంగా కమీషనర్ ఉత్తర్వులివ్వడంతో అసలు డ్రైవర్‌కు చెల్లుబాటయ్యే లైసెన్సు లేదని వాదిస్తూ కంపెనీ హైకోర్టుకు అప్పీలు చేసింది. అయితే కంపెనీ వాదనను హైకోర్టు తిరస్కరిస్తూ ఈ విషయమై ముకుంద్ దేవాంగన్ ఎదిరి ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు ఉటంకించింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రాతిపదికగా రాజస్థాన్ హైకోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించి ఒక ఎల్ఎంవిని నడపడానికి డ్రైవర్‌కు లైసెన్స్ ఉన్నట్లయితే 7500 కిలోల బరువున్న రవాణా వాహనాన్ని నడపడానికి ప్రత్యేక లైసెన్సు అవసరం లేదని స్పష్టం చేసి తీర్పునిస్తూ భీమా కంపెనీ యొక్క అప్పీలును కొట్టివేసింది. (యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎదిరి శ్రీమతి మద్నీభాయ్ మరియు ఇతరులు (ఎస్‌బి సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెం.1014/2014)

## రాష్ట్రజట్టుకు ఎంపికైన మదనపల్లె క్రికెట్ ఆకాడమీ ప్లేయర్స్

**మదనపల్లెక్రైం, జనవరి 12 ప్రభాతవార్త :**



అండర్-14 క్రికెట్ రాష్ట్ర జట్టుకు మదనపల్లె క్రికెట్ ఆకాడమీ ప్లేయర్స్ ముగ్గురు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 12 విశాఖపట్నంలో జరిగిన ప్రాబబుల్స్‌లో ప్రతిభచాటిన ఆర్.హితేష్, ఎస్ఎండి.శారీక్ అక్తర్, జి.తేజేష్‌లను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయటం జరిగిందని క్లబ్ సెక్రటరీ ఖాదర్‌బాబా, కోచ్ జనార్దన్, శివప్రసాద్‌లు తెలిపారు. ఎంపికైన క్రీడకారులు ఈనెల 27 నుంచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా అంతర్ రాష్ట్ర టోర్నమెంట్‌లో పాల్గొనన్నారు. రాష్ట్రజట్టుకు ఎంపికైన క్రీడాకారులను పలువురు కెఎస్ఎస్‌బి సీనియర్ ఆటగాళ్లు అభినందించారు.

# ఘనంగా సంజీవరాయ పొంగళ్ళు

**పుల్లంపేట :డిసెంబర్ 12( ప్రభాతవార్త)**



మండలం తిప్పాయపల్లె గ్రామంలో ఆదివారం సంజీవరాయ పొంగళ్లను గ్రామ ప్రజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతికి ముందుగా వచ్చే ఆదివారం పొంగళ్ళు కార్యక్రమాన్ని కొన్ని దశాబ్దాలుగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ పొంగళ్ళు కార్యక్రమం జరిగే రోజు దేశ విదేశాలలో ఉన్న గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు గ్రామానికి చేరుకోవడం, ఈ పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. సంక్రాంతి కంటే కూడా ఈ పొంగళ్ళుకు ఎక్కువ ప్రాధాన్యత ఈ గ్రామంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ పొంగళ్లలో మహిళలు పాల్గొనకూడదు. కేవలం పురుషులు మాత్రమే గరిట పట్టి పొంగళ్ళుప్రసాదాలను వండి సంజీవరాయుడికి నైవేద్యం సమర్పిస్తారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**గాలివీడు, జనవరి 12(ప్రభాతవార్త):**

విద్యార్థులు విద్యతో పాటు విభిన్న రంగాల్లో రాణించేలా కృషి చేయాలని నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. శనివారం కడప పట్టణంలోని కళా సామ్రాట్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో జరిగిన పాటల పోటీల్లో ప్రతిభ కనపరిచి బహుమతులు పొందిన తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఎం.మీనాక్షి, 8వ తరగతి విద్యార్థిని ఎస్.షభానాలను అభినందించారు. విద్యార్థులు గానం చేయడంలో ప్రోత్సాహం, శిక్షణ ఇచ్చిన ఆర్ట్ టీచర్ కరకోటి చంద్రశేఖర్‌ను ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, నృత్యం, గానం, చిత్రలేఖనం వంటి విభిన్నరంగాల్లో ప్రతిభ దాటేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రేరణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ జనార్ధన్, వస్ ఛైర్మన్ కె.విజయమ్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

